News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 02 | సంచిక :127 | ఖమ్మం | మంగళవారం, జూన్ 25, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# హామీల అమలుకు శ్రీకారం

**తొలి కేబినెట్‌లోనే కీలక నిర్ణయాలు.. ఆ 5 సంతకాలకు ఆమోదం**




- గంజాయి నియంత్రణకు ఐదుగురు మంత్రులతో కమిటీ
- జూలై నుంచి పెంచిన పింఛన్
- 1న బకాయితో కలిపి చేతికి రూ.7 వేలు
- సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటికే పంపిణీ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు ఆమోదం
- తొలి దశలో 183 అన్న క్యాంటీన్లు
- రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య గణనకు నిర్ణయం
- ఇక ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీనే
- 7 అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు ఓకే


వివరాలు 2లో..


సీకే న్యూస్ హైదరాబాద్ : మెగా డీఎస్సీ, సామాజిక పింఛను రూ.4వేలకు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పున రుద్ధరణ, నైపుణ్య గణన... ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే పెట్టిన 'ఐదు తొలి సంతకాల' అమలుకు రంగం సిద్ధమైంది. కొత్త ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశంలోనే కీలక నిర్ణయాలపై ఆమోద ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్‌పై 'గంజాయి రాజధాని'గా పడిన ముద్ర తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. గంజాయితోపాటు మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది. దీనికోసం ఐదుగురు మంత్రులతో కమిటీని నియమించింది. పెంచిన వృద్ధాప్య పింఛన్లను జూలై 1 నుంచి సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దే పంపిణీ చేయించాలని నిర్ణయం తీసుకుంది. పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై ఏడు శ్వేతపత్రాలను విడుదల చేయాలని నిశ్చయించింది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 'కూటమి'

# హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

- మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క అక్కడే
- బయల్దేరిన మహేశ్ కుమార్ గౌడ్
- ఏఐసీసీ పెద్దలతో హర్కర వేణుగోపాల్ భేటీ
- పీసీసీ చీఫ్ పదవిపైనే కీలక చర్చ
- కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై కూడా..
- 27తో పీసీసీ చీఫ్‌గా ముగియనున్న రేవంత్ టెన్యూర్

వివరాలు 2లో..





# నీట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సీకే న్యూస్ హైదరాబాద్ : నీట్ పేపర్ లీక్, పరీక్షల నిర్వహణ జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభు త్వం అన్ని విధాలా విఫలమైందన్నారు. ఒకరిద్దిపై కేసులు పెట్టి నీట్ వివాదాన్ని క్లోజ్ చేయడానికి సీబీఐకి అప్పగించారని అన్నారు. జ్యుడిషియల్ ఎంక్వైరీ అవసరమన్నారు. విద్యార్థులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం.. పట్టించుకవడం లేదన్నారు. మోదీ గ్యారంటీ ఎక్కడ పోయిందని అన్నారు. సీబీఐ ఎంక్వయిరీ సరిపోదు.. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. మరోవైపు పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ కూడా నీట్ పరీక్షల్లో జరిగిన

వివరాలు 2లో..

# సంజయ్‌కుమార్ చేరికపై జీవన్‌రెడ్డి కినుక

- జీవన్‌రెడ్డి ఇంటికి మంత్రి శ్రీధర్‌బాబుజాబ
- తొందరపాటు నిర్ణయాలు వద్దని వినతి
- చేరికల్లో సమన్వయ లోపం జరిగింది
- జీవన్‌రెడ్డి ప్రాధాన్యం తగ్గదు: దుద్దిళ్ల
- కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయి
- అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : బీఆర్ఎస్ నేత, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి కినుక వహించారు. తీవ్ర అసంతృప్తికి గురై రాజీనామాకు సిద్ధమ య్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన

వివరాలు 2లో..

# కొలువుదీరిన లోక్‌సభ

- కొత్త పార్లమెంటు భవనంలో వేడుకగా కార్యక్రమం
- తొలి రోజు 280 మంది సభ్యుల ప్రమాణం పూర్తి
- విపక్షాల నిరసన సెగ.. నీట్‌పై నినాదాల హెూరు
- మోదీ ప్రమాణం వేళ రాజ్యాంగం చూపిన రాహుల్
- ప్రొటెం స్పీకర్ ప్యానల్‌లోని ముగ్గురి వాకౌట్
- భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ నిర్ణయం
- అచ్చ తెలుగులో..
- కిషన్‌రెడ్డి, సంజయ్, రామ్మోహన్, పెమ్మసాని సహా మాతృభాషలో 17 మంది ఎంపీల ప్రమాణం
- పంచెకట్టుతో పార్లమెంటుకు హాజరైన కిషన్‌రెడ్డి
- నేడు 15మంది తెలంగాణ ఎంపీల ప్రమాణం



సీకే న్యూస్ హైదరాబాద్ : పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువుదీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. తొలుత ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ లోపలికి వచ్చేటప్పుడు సభ్యులు నిలబడి కరతాళ ధ్వనులతో ఆహ్వానించారు. మోదీ అందరికీ అభివాదం చేస్తూ లోనికి చేరుకున్నారు.

వివరాలు 2లో..




# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు

- విజయవాడ క్యాంపు కార్యాలయంలో భేటీ
- పవన్ కు చిత్ర పరిశ్రమ తరపున అభినందనలు తెలిపిన నిర్మాతలు
- సమావేశంలో పాల్గొన్న ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్

వివరాలు 2లో..

# జగన్ రక్షణకు 986 మంది!



- సీఎం హెూదాలో అసాధారణ భద్రత
- దేశంలో ఏ ముఖ్యమంత్రికీ లేని వైనం
- తన ప్రభుత్వంలో పట్టుబట్టి మరీ ఏర్పాట్లు
- భూమి, నీరు, ఆకాశంలో పోరాడేలా శిక్షణ
- అత్యాధునిక ఆయుధాలు, భద్రత ఏర్పాట్లు
- తాడేపల్లి ప్యాలెసకు సుశిక్షితులతో రక్షణ
- మాజీ అయినా ఇంకా అదే భద్రత

వివరాలు 2లో..

# భారీగా బదిలీలు..

**ఒకేసారి 40 మంది ఐఏఎస్ లకు స్థానచలనం**

- ఇద్దరు ఐపీఎస్‌లు, ఒక ఐఎఫ్ఎస్, మరో నాన్‌క్యాడర్ కూడా!
- ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సందీప్‌కుమార్ సుల్తానియా
- ఆయనకే ప్లానింగ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు
- సాధారణ పరిపాలన శాఖ పూర్తిస్థాయి కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు
- అశోక్‌రెడ్డి, ఈవీ నర్సింహారెడ్డికి మళ్లీ కీలక బాధ్యతల అప్పగింత



సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వం సోమవారం భారీస్థాయిలో 40 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు,

వివరాలు 2లో..

# హామీల అమలుకు శ్రీకారం

- మొదటి పేజి తరువాయి

సర్కారు తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఆ వివరాలను సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిందనీ, కళాశాలలు, పాఠశాలలను కూడా ఈ మహమ్మారి వదిలిపెట్టలేదని కొలుసు అన్నారు. దీని నివారణకు చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలిపారు. "రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు తగు సూచనలు చేసేందుకు హోమ్,గిరిజన సంక్షేమం, విద్యాశాఖ, ఎక్సైజ్, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన మంత్రులతో కమిటీని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది" అని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం వైఎసఆర్ హెల్త్ యూనివర్సిటీగా దాని పేరు మార్చింది.

దీనివల్ల గతంలో ఈ యూనివర్సిటీలో చదివిన డాక్టర్లకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అందువల్ల యూనివర్సిటీ పేరును తిరిగి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది" అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన ఐదు అంశాలకు కేబినెట్ తొలి సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. మెగా డీఎస్సీ, ఏపీ భూహక్కుచట్టం- 2022 రద్దు, వృద్ధాప్య పింఛన్ల పెంపు, ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణ, అన్న క్యాంటీన్లు పునరుద్ధరిస్తూ కేబినెట్ సమావేశం నిర్ణయం తీసుకుంది. 'కూటమి పార్టీలు ఎన్నికల ముందే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చాయి. ఆ మేరకు 16,347 ఉపాధ్యాయ నియామకాల కోసం కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం టెట్ పరీక్షలను ప్రతి ఆర్నెల్లకోసారి నిర్వహించకపోవడం వల్ల లక్షలాది మంది అభ్యర్థులు నష్టపోయారు. ఈ నేప?థ్యంలో ఇకపై టెట్ పరీక్షను కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది" అని కొలుసు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం- 2022 రద్దు ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని కొలుసు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితరుల పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలనుంచి రూ.4 వేలకు పెంచుతూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుందన్నారు.

/"పెన్షన్ పెంపుదల నిర్ణయంతో 28 కేటగిరీలకు చెందిన దాదాపు 66 లక్షల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరనుంది. పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనుంది. రూ.4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్, మే, జూన్‌లకు పెరిగిన రూ.1000 చొప్పున కలిపి ప్రతి పింఛన్‌దారుకు మొత్తంగా రూ.7 వేల పింఛన్ మొత్తాన్ని జూలై 1న అందిస్తాం. సచివాలయ ఉద్యోగులతో ఇంటివద్దనే పంపిణీ చేయించాలని మంత్రిమండలి నిర్ణయించింది. దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు ప్రభుత్వం పెంచింది. పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5వేల పింఛన్‌ను రూ.15 వేలకు, కిడ్నీ, లివర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న పింఛన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు ప్రభుత్వం పెంచింది. ఈ విధంగా సామాజిక భద్రతా పింఛన్ల పెంపుదల వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్లు అదనపు భారం పడుతుంది. బకాయిలతో కలిపి నెలకు రూ.4408 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది" అని కొలుసు వివరించారు.

### 3, 4 నెలల్లో నైపుణ్య సర్వే పూర్తి..

వప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు సిద్ధమవుతోందని మంత్రి కొలుసు తెలిపారు. దీనిపై కేబినెట్ ఆమోదం లభించిందన్నారు. "భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మన యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా చేసి ప్రపంచ యవనికపై మన ముద్ర పడేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేనబిట్ భావించింది. ఆయా సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య సర్వేని 3 నుంచి 4 నెలల వ్యవధిలో పూర్తి చేస్తాం. అంతిమంగా మన రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పం" అని వివరించారు.

పూర్వ అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి రాజీనామాలను ఆమోదిస్తూ, అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాసను నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదించింది.

గత ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 7 శ్వేతపత్రాలను విడుదల చేస్తారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం(ల్యాండ్, శాండ్, మైన్స్, జియాలజీ మొదలైనవి) మద్యం, శాంతిభద్రతలు, ఆర్థిక రంగంపై ఈ శ్వేతపత్రాలు ఈ నెల 28 నుంచి జూలై 18 వరకు విడుదల అవుతాయి.

### అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. తొలిదశలో 183 క్యాంటీన్లు

గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను కక్షపూరితంగా మూసేసి నిరుపేదల నోటి దగ్గర ముద్ద తీసేసిందని మంత్రి కొలుసు ఆవేదన వ్యక్తం చేశారు. "పేదవాడి ఆకలి తీర్చేందుకు సీఎం చంద్రబాబు బాధ్యతలను స్వీకరించిన రోజునే అన్న క్యాంటీన్‌లను పునరుద్దరిస్తూ సంతకం పెట్టారు. వీటిని పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. 203 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలిదశలో 183 క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మిగిలిన 20 క్యాంటీన్లు తదుపరి దశలో ప్రారంభమవుతాయి. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం సబ్సిడీ ధరకు రూ.5లకే అన్న క్యాంటీన్లలో అందుతుంది" అని తెలిపారు.

# హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ..

సీఎం రేవంత్ రెడ్డితోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు హస్తినబాట పట్టారు. ఈ నెల 27తో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించి మూడేండ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో కొత్త పీసీసీ సారథిని నియమించాల్సి ఉంది. ఎవరికి వారుగా పీసీసీ చీఫ్ పోస్టు కోసం ప్రయత్నాలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలువనున్నారని తెలుస్తోంది. కొద్ది సేపటి క్రితం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఢిల్లీ పయనమయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ హస్తినలోనే ఉండి ఏఐసీసీ పెద్దలతో భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ గా ఎవరిని నియమించాలనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు ఢిల్లీ వెళ్లడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. పీసీసీ చీఫ్ పదవి రేసులో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీనియర్ నేతలు మధుయాష్కీ గౌడ్, జగ్గారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నట్టు గత కొంత కాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని బలోపేతం చేయడంపై కాంగ్రెస్ అధినాయకత్వం ప్రధానంగా దృష్టి సారించింది.

ఈ నెలాఖరు నాటికి పీసీసీ చీఫ్ ను నియమించే అవకాశాలున్నాయి. అదే విధంగా నామినేటెడ్ పదవులకు సంబంధించిన జాబితా ఇప్పటికే ఏఐసీసీ దగ్గర ఉంది. దీనిపై ఆమోదముద్ర పడాల్సి ఉంది. దీంతోపాటు వచ్చే నెల 2న రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని, వాకిటి శ్రీహరికి మంత్రిపదవి వస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవలే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. క్యాబినెట్ లో ఆరు మంత్రిపదవులకు స్పేస్ ఉంది. ఎవరెవరిని కేబినెట్ లోకి తీసుకోవాలి.. ఏయే పోర్ట్ ఫోలియోలు కేటాయించాలి.. తదితర అంశాలను చర్చించే అవకాశం ఉంది.

ఇప్పటికే నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి ఎవరూ మంత్రులుగా లేరు. ఈ జిల్లాల్లో ఇటీవలే కొన్ని చేరికలు కూడా జరిగాయి. కొత్త వాళ్లకు పదవులిస్తారా..? పార్టీలోనే కొనసాగుతున్న వారికే అవకాశం ఇస్తారా..? అనేది చర్చనీయాంశంగా మారింది. దీనిపైనా క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# కొలువుదీరిన లోక్‌సభ

- మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత లోక్‌సభ సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. తొలుత లోక్‌సభ ప్యానెల్ చైర్‌పర్సన్లుగా రాధామోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రమాణం చేశారు. ఉదయం 11.07 నిమిషాలకు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆ తర్వాత వరుసగా రాజ్‌నాథ్ సింగ్, అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్, హెచ్‌డీ కుమారస్వామి, పీయూష్ గోయల్, ధర్మేంద్రప్రధాన్, జితిన్ రామ్ మాంఝీతోపాటు మిగిలిన కేంద్ర మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. 12.02 నిమిషాల వరకు కేంద్ర మంత్రులు, ఆ తర్వాత సహాయ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

### నేడు 264 మంది ప్రమాణం

లోక్‌సభలో 543 మంది సభ్యులుండగా తొలిరోజు 280 మంది ప్రమాణం చేశారు. మిగతా సభ్యులు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది ఎంపీలు మొదటిరోజే ప్రమాణ స్వీకారం చేయగా, తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా.. మిగతా వారు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఆ పార్టీ కీలక నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరగనుంది. అదేవిధంగా.. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. దీంతో లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ బలం 99కి తగ్గింది.

### తొలిరోజే నిరసన సెగ

విపక్ష కూటమి 'ఇండియా' నేతలు తొలిరోజే తమ ఐకమత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. లోక్‌సభలో తమకు కేటాయించిన చోట ముందు వరసలోనూ కూటమి పార్టీల నేతలు కూర్చున్నారు. తొలుత వారంతా పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. రాజ్యాంగ ప్రతులను చేతబట్టుకుని, లోక్‌సభకు కలిసి వెళ్లారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం సమయంలో రాహుల్‌గాంధీ సహా.. ఇండియా కూటమి నేతలు రాజ్యాంగ ప్రతులను గాల్లోకి ఊపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రమాణ స్వీకార సమయంలో.. "నీట్.. నెట్".. "నీట్ షేమ్" అంటూ నినాదాలు చేశారు.

నీట్ అక్రమాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. మరోవైపు.. ప్రొటెం స్పీకర్‌గా పార్లమెంట్‌కు ఎక్కువ సార్లు ఎన్నికైన వారికి అవకాశమివ్వాలి. అయితే.. సీనియర్ ఎంపీలున్నా.. బీజేపీ ఉద్దేశపూర్వకంగా భర్తృహరి మెహతాబ్‌ను నియమించడంపై ముందు నుంచి ఇండియా కూటమి అభ్యతరం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో.. ప్రొటెం స్పీకర్ ప్యానెల్‌లో నియమితులైన కాంగ్రెస్ సభ్యుడు కొడికున్నిల్ సురేశ్, డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు, తృణమూల్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్.. భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ వాకౌట్ చేశారు. ఇండియా కూటమి నేతలు ప్రొటెం స్పీకర్ నియామక తీరు రాజ్యాంగ ఉల్లంఘనేనంటూ నిరసన తెలిపారు. భర్తృహరి కంటే.. కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ సీనియర్ అని వివరించారు. దళితుడైనందువల్లే సురేశ్‌కు అవకాశమివ్వలేదని ఆరోపించారు.

### విభిన్న భాషలు.. సంప్రదాయ దుస్తులు

లోక్‌సభ సభ్యులు ఇంగ్లిషతోపాటు.. సంస్కృతం, హిందీ, డోగ్రీ, తెలుగు, బెంగాలీ, అస్సామీ, ఒడియా భాషల్లో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, అన్నపూర్ణాదేవి, జ్యోతిరాధిత్య సింధియాలు హిందీలో.. రామ్మోహన్‌నాయుడు, కిషన్‌రెడ్డి తెలుగులో, సురేశ్‌గోపీ మలయాళంలో, మురళీధర్ మహోల్ మరాఠీలో.. హెచ్‌డీ కుమారస్వామి కన్నడలో.. ఇలా వేర్వేరు భాషల్లో ప్రమాణం చేశారు. నటుడు, ఎంపీ రవికిషన్ ధోవతి, కుర్తాలో లోక్‌సభకు రాగా.. నటి కంగనా రనౌత్ తెల్ల చీరకట్టులో, మధ్యప్రదేశ్‌లోని రత్లాం నుంచి ఎన్నికైన అనితాచౌహాన్ సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు.

# భారీగా బదిలీలు..

- మొదటి పేజి తరువాయి/0258

ఒక ఐఎఫ్ఎస్ అధికారి, ఒక నాన్-కేడర్ అధికారిని బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం జీవో (నంబర్ 876) జారీ చేశారు. 1998 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభ్రివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీపకుమార్ సుల్తానియాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చింది. ఆయనను ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. ప్రణాళిక శాఖ అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మరో ముఖ్యకార్యదర్శిని నియమించే వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాలని ఆదేశించింది. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది.

కీలకమైన సాధారణ పరిపాలన(జీఏడీ) శాఖకు పూర్తిస్థాయి కార్యదర్శిగా సి.సుదర్శన్ రెడ్డిని నియమించింది. ఉద్యానవన శాఖ డైరెక్టర్‌గా ఉన్న కె.అశోక్‌రెడ్డిని బదిలీ చేసి, కీలకమైన వాటర్ బోర్డు ఎండీగా నియమించింది. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఉన్న ఈవీ నర్సింహారెడ్డిని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌గా నియమించింది. నాన్‌క్యాడర్ అధికారి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ పి.ఉపేందర్‌రెడ్డిని బదిలీ చేసి, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా నియమించింది. అవినీతి నిరోధక సంస్థ జాయింట్ డైరెక్టర్-2 వైవీఎస్ సుధీంద్రను.. హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ పోస్టులో నియమించింది. వెయిటింగ్‌లో ఉన్న పి.సీతారామ్‌ను తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరోలో ఎస్పీగా నియమించింది. వీరికి సంబంధించి హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## జగన్ రక్షణకు 986 మంది!

గత ఐదేళ్ల పాలనలో సీఎం హోదాలో జగన్ తీసుకున్న కఠిన నిర్ణయాలు ఏవీ లేవు. మావోయిస్టులు, ఉగ్రవాదుల నుంచి ఆయనకు ముప్పు ఏదీ లేదు. అయినా సరే... జగన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల భద్రత కోసం 986 మంది పోలీసులను మోహరించారు. చంద్రబాబుకు 'ఎన్ఎస్‌జీ' భద్రత ఉండటంతో... ఆయనకు పోటీగా జగన్ ఎస్ఎస్‌జీ (స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ )ను ఏర్పాటు చేసుకున్నారు. సముద్ర జలాలు, ఆకాశం, భూమిపై పోరాడేలా శిక్షణ ఇప్పించారు. ఇజ్రాయెల్ ఆయుధాలు తెప్పించారు. జగన్ భద్రత కోసం ప్రాణాలకు తెగించి పోరాడేలా 379 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎన్ఎస్‌జీ తరహాలో యూనిఫామ్ (డార్క్ బ్లూ, బ్లాక్) ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయం అప్పట్లో పోలీసు శాఖలో నవ్వులపాలైంది. శత్రుదేశాలు, ఉగ్రవాదులతో ముప్పు ఉండేప్రధాన మంత్రికి స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) రక్షణ కల్పిస్తుంది. మావోయిస్టులు, సంఘ విద్రోహశక్తుల జాబితాలో ఉండే యోగి ఆదిత్యనాథ్ లాంటి ముఖ్యమంత్రులు, రాజ్‌నాథ్, అమిత్ షా లాంటి కేంద్ర మంత్రులు, ఇతర వీఐపీలకు ఎన్ఎస్‌జీ, సీఆర్‌పీఎఫ్ భద్రత కల్పిస్తున్నాయి. దేశంలో అతికొద్ది మంది రాజకీయ ప్రముఖులకే సాయుధ కమెండోలైన ఎన్ఎస్‌జీతో కేంద్ర హోంశాఖ రక్షణ కల్పిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబుపై అలిపిరి (తిరుపతి) వద్ద నక్సలైట్లు దాడి చేశారు.

# మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు.

17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ - విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు మంత్రి. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ - ఘాట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ - హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# నీట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- మొదటి పేజి తరువాయి

అవకతవకలపై కేంద్రాన్ని నిలదీశారు. ప్రస్తుతమున్న నీట్ పరీక్షా విధానాన్ని వెంటనే రద్దు చేసి .. పాత పద్దతిలో రాష్ట్రాలు మెడికల్ పరీక్షల నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీకి మమతా బెనర్జీ లెటర్ రాశారు. తమిళనాడు డీఎం కే నేతలు కూడా నీట్ వివాదంపై తీవ్రంగా స్పందించారు. సోమవారం (జూన్ 24) ఢిల్లీలో జరిగిన ఎన్ ఎస్ యూఐ ఆందోళన లో పాల్గొన్న డీఎంకే ఎంపీ కనిమొళి కూడా నీట్ పరీక్షా విధానాన్ని తప్పుబట్టారు. తమిళనాడు ఎప్పటినుంచే నీట్ పరీక్ష విధానం వద్దని అంటోంది. అయినా కేంద్రం పట్టించుకోలేదు.. నీట్ పరీక్షా విధానం మాకొద్దు .. నీట్ పరీక్ష విధానంనుంచి వెంటనే తమిళనాడు మినహాయించాలని కోరారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు

టాలీవుడ్ నిర్మాతల బృందం నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసింది. అల్లు అరవింద్, దిల్ రాజు, ఏఎం రత్నం, అశ్వనీదత్, యలమంచిలి రవిశంకర్, నవీన్ ఎర్నేని, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సురేశ్ బాబు, సుప్రియ, బన్నీ వాస్, ఎన్వీ ప్రసాద్, నాగవంశీ, టీజీ విశ్వప్రసాద్, వంశీకృష్ణ ఈ మధ్యాహ్నం విజయవాడలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అప్పటికి క్యాబినెట్ సమావేశం ముగించుకుని వచ్చిన పవన్ కల్యాణ్... సినీ నిర్మాతలతో భేటీ అయ్యారు. పిఠాపురంలో గెలిచి ఏపీ డిప్యూటీ సీఎం అయిన సందర్భంగా పవన్ కల్యాణ్ ను నిర్మాతలు అభినందించారు. మంత్రిగానూ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సంజయ్‌కుమార్ చేరికపై జీవన్‌రెడ్డి కినుక

- మొదటి పేజి తరువాయా

ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరిద్దరు సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడికి లేఖలు పంపించినట్లు ప్రకటించారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి జీవన్‌రెడ్డిని సముదాయించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. సోమవారం మధ్యాహ్నం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్, మరో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జీవన్‌రెడ్డిని కలిసి ఆయనకు నచ్చజెపుతూ తొందరపాటు నిర్ణయం ఏదీ తీసుకోవద్దని కోరినట్లు తెలిసింది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పార్టీ అధినాయకత్వం మంత్రి శ్రీధర్‌బాబును దూతగా పంపగా.. సాయంత్రం 6.30గంటలకు ఆయన జీవన్‌రెడ్డి నివాసానికి వచ్చారు. ఈ సమయంలో కాంగ్రెసశ్రేణులు, నేతలు జీవన్‌రెడ్డికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుమారు రెండు గంటల పాటు మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్‌లు లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కోరుట్ల ఇన్‌చార్జి నర్సింగరావు తదితరులు జీవన్‌రెడ్డితో చర్చించి ఆయనకు నచ్చజెప్పారు. వ్యక్తికి గౌరవం లేకపోతే ప్రజా జీవితం ఎందుకు? పదవి ఎందుకు? అని జీవన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాను ఇంతకాలం పార్టీలో గౌరవంగా కొనసాగానని గుర్తు చేసినట్లు సమాచారం.

### పార్టీకి పెద్ద దిక్కు జీవన్‌రెడ్డి: దుద్దిళ్ల

చర్చల అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు అక్కడే ఉన్న మీడియాతో మాట్లాడుతూ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు అని, చేరికల విషయంలో కొంత సమన్వయ లోపం జరిగిందని తెలిపారు. జీవన్‌రెడ్డి మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటామని, ఆయనకు ఏ మాత్రం ప్రాధాన్యం తగ్గకుండా పార్టీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గతంలో మాదిరిగానే ఆయన పార్టీకి పెద్ద దిక్కుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సంఘటన కారణంగా మనస్తాపానికి గురైనట్లు జీవన్‌రెడ్డి వివరించారని, అన్ని విషయాలను అధిష్ఠానానికి తెలియజేస్తానని తెలిపారు. అనంతరం జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జరిగిన పరిణామాలపై శ్రీధర్‌బాబుతో చర్చించానన్నారు. కాంగ్రెస్ అభ్యున్నతి కోసం కృషి చేసిన కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత పార్టీపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పార్టీ నిబంధనల్ని పాటిస్తానని, అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేరిక వెనుక రాజకీయం

పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసిన జీవన్‌రెడ్డి పరాజయం పాలయ్యారు. ఆయన్ను గెలిస్తే నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లోనూ జోక్యం చేసుకుంటారన్న ఉద్దేశంతో అక్కడి నాయకులు ఆయనకు సహకరించలేదన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న నాయకుడికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో సాన్నిహిత్యం ఉంది. కాంగ్రెసలో చేరేలా సంజయ్‌ను ఆయనే ఒప్పించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లోనూ టికెట్ దక్కుతుందని నమ్మబలికినట్లు సమాచారం. సంజయ్‌కుమార్ కూడా అధికార పార్టీలో ఉంటేనే మేలనే భావనకు వచ్చారని తెలిసింది.

# స్థానిక సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే

● పల్లగొర్ల మోదీరాందేవ్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24. వలిగొండ బీసీ ఆఫీసులో వివిధ బీసీకుల, సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు
బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 42% రిజర్వేషన్లు ఇవ్వక పోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుద్దన్నారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్టంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిశంకర్ ముదిరాజ్,మనీల్,గొలుసుల మధు,వెంకట్ గౌడ్,సురేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు .


● తుమ్మల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్నటి రోజున క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటన చేసినందుకు .తెలంగాణ రైతులందరి తరపున మరియు వలిగొండ మండలం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడినారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు .

● జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్నటి రోజున క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటన చేసినందుకు .తెలంగాణ రైతులందరి తరపున మరియు వలిగొండ మండలం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడినారు.

# ఆర్థిక సహాయం అందజేత.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో ఇటీవల మొగిలిపాక అండమ్మ అనారోగ్యంతో మృతి చెందినారు .
ఆ విషయం తెలుసుకున్న మండల కోరు కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి.
సొంత నిధులతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 10000 రూపాయలు అందజేసినారు .వారి కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబాన్ని ఆదుకుంటానని మీడియాతో మామిడి సత్తిరెడ్డి మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో పబ్బు ఎల్లయ్య గౌడ్ యాస నిషా రెడ్డి మొగిలిపాక పాపయ్య మొగిలిపాక నరసయ్య జడిగే గే వెంకన్న జడిగే నరసింహ మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేదా ఇంటర్నేషనల్ హైస్కూల్ ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా

● అక్రమ అరెస్టులు చేస్తున్నారంటూ ఏబీవీపీ నాయకులు ఆరోపిస్తున్నారు
● పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు






సి కె న్యూస్ షాద్ నగర్ : జూన్ 24:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మేధా హైస్కూల్లో గత శనివారం ఒక విద్యార్థి పాఠశాలలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్కు గురయ్యాడు ఆ విద్యార్థి ప్రస్తుతం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయమై స్కూల్ యాజమాన్యం స్పందించడం లేదని ఈరోజు విద్యార్థి సంఘాలు మరియు విద్యార్థి యొక్క కుటుంబ సభ్యులు పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ ధర్నా చేశారు ధర్నా చేస్తున్న సమయంలో స్కూల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు స్కూల్ వద్దకు వచ్చి విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న సమయంలో స్కూల్ యాజమాన్యంలో ఒక టీచర్ విద్యార్థుల యొక్క బంధువులపై దాడికి పాల్పడం వల్ల విద్యార్థి సంఘాలు మరియు బంధువులు ఆగ్రహానికి గురై పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు
విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

# షాద్ నగర్ నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ షాద్ నగర్ : జూన్ 24:షాద్ నగర్ నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సమీక్షలో ఆర్డిఓ వెంకట మాధవరావు వివిధ మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

● కొడారి వెంకటేష్.
● ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు



సి.కె న్యూస్ (సంపత్) జూన్ 24: యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణ కోసం "జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ" ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే ను కోరారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీంతో తల్లిదండ్రులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా లోని విద్యాశాఖాధికారి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టులు, మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో "జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ" ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## యువ సత్తా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 27 వ తేది గురువారం ఫరూక్ నగర్ %వీూణు% కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు నిరాహార దీక్ష



సి కే న్యూస్ జెలగలా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు విద్యా దోపిడీకి నిరసనగా నిరాహార దీక్ష కు పిలుపు
1.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి
2.ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేయడం సరి కాదు ఫీజు నియంత్రణ చట్టం అమలు కు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
3.ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల యొక్క శ్రమ దోపిడి చేస్తున్న యాజమాన్యాలు ఆపాలి వారికి సరయిన వేతనాలు అందించాలిలి)
4.విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి పాఠశాలకు వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి వెళ్ళే భాధ్యత పాఠశాల యాజమాన్యం భాధ్యత
5.నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజా సంఘాల నాయకులు, యువకులు, పార్టీలకు అతీతంగా విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు ఇవ్వాలి అని కోరిన యువ సత్తా అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

## రైతు రుణ మాఫీ హామీకి ఆమోదం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు ఎం: వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో రైతులకు ఏక కాలంలో పంట రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి గారు తన సహచర క్యాబినెట్ మంత్రుల సహకారంతో రైతులు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు రుణ మాఫీ ఏక కాలంలో వచ్చే ఆగస్టు 15 లోపు మాఫీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాల అభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు.

## రైతులకు రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన.సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు .

తుమ్మల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్నటి రోజున క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటన చేసినందుకు .తెలంగాణ రైతులందరి తరపున మరియు వలిగొండ మండలం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడినారు.

# ప్రతీ విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదవాలి.

● ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం.



సి కే న్యూస్ షాద్ నగర్ : జూన్ 24:ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని ప్రగతి సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు మన్విత్. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు సోమవారం రోజున మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో ప్రగతి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఆరు మండలాలకు సంబంధించిన విద్యార్థినిలను అభినందించి,ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంత మంది విద్యార్థుల్లో ఒక డాక్టర్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా ,ఒక టీచర్ కావాలన్నా, ఒక లాయర్ కావాలన్నా,ఒక పోలీస్ కావాలన్నా,ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివితే సాధించవచ్చని అన్నారు.కష్టం,ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయిని,విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా ని

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి...





- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సికే న్యూస్ (సంపత్) జూన్ 24 :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 96 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ శాఖ 73, ఉపాధి కల్పన 3, ఏద్యాశాఖ 4, పంచాయితీ శాఖ 2, పౌర సరఫరాలు 2, గురుకుల పాఠశాల 2, అటవీ శాఖ 1, గ్రామీణాభివృద్ధి శాఖ 1, ల్యాండ్ రికార్డు 1, ఎంపిడిఓ 1, వైద్య శాఖ 1, మత్స్యశాఖ 1, విద్యుత్ శాఖ 1, మున్సిపాలిటీ 1, ఎస్.సి. సంక్షేమం 1, మహిళా శిశు సంక్షేమం 1 ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షా లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఎ.ఓ. జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్థసారథి, జిల్లా అధికారులు ఉన్నారు.

## ఆంజనేయులు పార్థివ దేహానికి నివాళు లర్పించిన "గాదెల సుధారాణి"

చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గం మండల పరిధిలోని చుక్కాయిపల్లి గ్రామంలో బడా ఆంజనేయులు పార్థివ దేహానికి నివాళులర్పించిన గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి కొల్లాపూర్ మండలం చుక్కాయి పల్లి గ్రామానికి చెందిన బడా ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు విషయం తెలుసుకున్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి సోమవారం వారి ఇంటికి చేరుకుని బడా ఆంజనేయులు పార్థివ దేహానికి నివాళు లర్పించారు

పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేసారు

## ఘనంగా 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**సి కె న్యూస్ (సంపత్) జూన్ 24 :** చిన్ననాటి దోస్తులంతా 21 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకున్నారు, వారి కలయికకు చందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా మోటకొండురు మండలంలోని చందేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాటశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట పరిచయ కార్యక్రమంతో మొదలయిన కార్యక్రమం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, షిల్డులతో ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం పాటశాల మొత్తం తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, నవీన్ రెడ్డి, లాలు, ఆంజనేయులు, జానయ్య, సుదర్శన్ రెడ్డి, వీరయ్య, రాజు, సుదర్శన్, చందు, భాస్కర్ రెడ్డి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు బందు సకాలంలో అందించాలి.

- నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ డిమాండ్

**సి కే న్యూస్ షాద్ నగర్ :24:** రాష్ట్రవ్యాప్తంగా రైతులుకు పెట్టుబడి సాయం కింద సకాలంలో రైతు బందు అందించాలని నర్సప్ప గూడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ కట్న శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుబంధు ఏమయే సారు ఇన్ని రోజులు వర్షాకాలం లెక ఇప్పుడు పెట్టుబడి లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. జూన్ మొదటి వారం అందించాల్సిన రైతు బంధు ఇప్పటికి పత్తా లేదు. రైతులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి రైతు బంధు తక్షణమే పెట్టుబడి సాయం కింద అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు జూన్ మొదటి వారంలోనే రైతుబంధు ఇచ్చేవారు. ఇప్పుడున్న ప్రభుత్వానికి అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు. ఇకనైనా మొద్దు నిద్ర నుండి మేల్కొని,రైతు సంక్షేమం కోసం రైతుబంధు సకాలంలో అందేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ.

- ఉమ్మడి చాతకొండ, సీతారాంపురం జీపీలో సిపిఐకి తిరుగులేదు.
- ప్రతి సమస్యకు పరిస్కారం చూపేవరకు విశ్రమించను.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- కూనంనేని సమక్షంలో 150 కుటుంబాలు సిపిఐలో చేరిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** ప్రజా క్షేతరంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామ పంచాయతి చాటివారి గూడెం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్భంగా ఉమ్మడి చాతకొండ గ్రామ పంచాయతీకి చెందిన వంద కుటుంబాలు వర్స లక్ష్మయ్య, వర్స రమణ, వేర్పుల సరితా, కాల్వ క్రాంతి, జ్ఞానముత్యం నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కందివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన ఆరునెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారంకోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. ఉమ్మడి సీతారాంపురం జిపి నించి 50 కుటుంబాలు చేరిక. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామ పంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కందివాకప్పి పార్టీ ప్రాధమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బోడా రాములు, బానోత్ మోహన్, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్వంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు లగడపాటి రమేష్, నిమ్మగడ్డ వేంకటేశ్వర్లు, నేరేళ్ల రమేష్, ఈ రామారావు, గోపాల్ రావు, గాబ్రియేలు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, సపావట్ రవిలి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఊరు చెరువు అలుగును విరగొట్టిన వారిపై చర్య తీసుకోవాలి.

200 ల ఎకురాలకు నీరు అందేటట్లు రైతులను ఆదుకోవాలి. అరూరు గ్రామ రైతులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలోని రైతులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి మా పొలాలకు నీరు అందడం లేదని దౌర్జన్యంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు కొందరు నిబంధనలకు విరుద్ధంగా చెరువు అలుగును పగలగొట్టి జెసిబి తో 3 ఫీట్ల కాలువ తీసి దౌర్జన్యంగా నీళ్లు తరలించడం జరిగిందని .ఎమ్మెల్యేకు విన్నవించుకోగా. ఎమ్మెల్యే ఆదేశాఅనుసారము జిల్లా డిఈ గారు పరిశీలనకు ఊరచెరువు దగ్గరికి వచ్చి పగిలిపోయిన అలుగును చూసి వెంటనే మరమ్మతులు చేపిస్తానని. ఎస్టిమేషన్ పై అధికారులకు పంపిస్తానని రైతులకు సర్ది చెప్పినారు. . మీడియా ద్వారా రైతులు మాట్లాడుతూ. ఊరచెరువు అలుగును . దౌర్జన్యంగా పగలగొట్టి నీళ్లు దౌర్జన్యంగా కిందికి తీసుకువెళ్లడం ఎంతవరకు సమంజసం. దాదాపు 100 రైతు కుటుంబ సభ్యులు .400 ఎకరాల నీరు వచ్చే సౌలభ్యం కోల్పోయినమూ వెంటనే ఎమ్మెల్యే గారు. ఎంపీ గారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు . స్పందించాలని ప్రార్థిస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో కసిరిబోయిన లింగయ్య. బాసాని మధు .బాసాని సాయిలు .కసిర బోయిన బాలయ్య. కసిర బోయిన వెంకటేష్. జక్కిడి రామిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. నూనె రామిరెడ్డి గంజి పాపిరెడ్డి నర్సిరెడ్డి కొమురెల్లి మధుసూదన్ రెడ్డి .పిట్టల కృష్ణ .ఎండి రహీం. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఆవేదన వ్యక్తం చేసినారు.

## ఇల్లందు సి ఐ , ఎస్సై లను మర్యాదపూర్వకంగా కలసిన ఆర్యవైశ్య సంఘ నాయకులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 24,** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పట్టణంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ బత్తుల సత్యనారాయణ ని, మరియు ఎస్సై సందీప్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో, పూలదండతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో పోలీస్ శాఖ వారు చేపట్టి ఏ ప్రజా సంక్షేమ సేవా కార్యక్రమాలైనా ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ల నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎస్ హెచ్ ఓ కి తెలియపరచడం జరిగింది. దానికి స్పందించి అన్నిచోట్ల ఆర్యవైశ్యులు సమాజంలో మంచి సేవా కార్యక్రమాలు చేస్తారని ఇల్లందులో కూడా అదే విధంగా ముందుకు రావాలని ఆశిస్తూ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు , అర్వపల్లి రాధాకృష్ణ , నరేంద్రుల అను , మాజీ ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ నాయకులు పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నగేష్, నాగరాజు, చందా చక్రధర్, గందె సురేష్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం ప్రకటించిన ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి సత్తా చాటి రాష్ట్రంలోని అగ్రస్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగంలో ఎండి సన తపస్సుము 468/ 470 మరో విద్యార్థిని బాజీ మోక్షిత 468/470. మరో విద్యార్థిని నలజాల లిఖిత 468/470.మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానంతో పాటు స్టేట్ సెకండ్ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బైపీసీ విభాగంలో ఒంటెద్దు గ్లోరీ. 438/ 440 మార్కులతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ పేపర్స్ విద్యాసంస్థలు ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమ ని అన్నారు. ఏకకాలంలో నలుగురు విద్యార్థినులు రాష్ట్ర సెకండ్ ర్యాంకును సాధించటం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానం నిలబడటం ఒక లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకే సాధ్యమని స్పష్టం చేశారు. గత నెలలో ప్రకటించిన ఎంసెట్ జేఈఈ నీట్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ అగ్రస్థానం నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే అత్యుత్తమ విలువలతో కూడిన విద్యను అందించడం చేతనే ఇంతటి ఫలితాలు సాధ్యమవుతున్నాయని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు ఇచ్చి అభినందించుట తో పాటు తల్లిదండ్రులను సత్కరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి

- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- భూక్య రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బయ్యారం మండలం అధ్యక్షులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 24,** తల్లిదండ్రుల్ల గందరగోళంగా మానీట్ ఎగ్జామ్ పై ఇన్ని ఆరోపణలు అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోడీ గారి సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బయ్యారం మండలం అధ్యక్షుడు భూక్య రవి నాయక్ అన్నారు. లక్షల మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించలేదని, ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని పైగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఈ మొత్తం అంశం వివాదం కావటంతో

ఇప్పుడు ఎన్టీఏ 1563 మందికి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చామని వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిందన్నారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఉన్న ర్యాకింగ్ నే జత చేస్తామని పూటకో మాట మాట్లాడుతోందని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానాతంటాలు పడుతున్నారని

ఒక్క గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు

అత్యంత ప్రతిష్టాత్మక నీట్ ఎగ్జామ్ మాత్రమే కాదు, దేశంలోని ఎన్నో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎన్టీఏ ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజాగా బయటపడ్డ వివాదస్పద అంశాల కారణంగా ఎన్టీఏ పై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్) జి. వేంకటేశ్వర రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి తమ అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి పికేఓసిర-2, పికేఓసిడ-4 మరియు మణుగూరు ఉపరితల గనులను సందర్శించి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, య%శీ%త్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.



అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి పికేఓసిశ-2, పికేఓస్ని-4 మరియు మణుగూరు ఉపరితల గని అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.... మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ మణుగూరు ఏరియా 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను చేరుకునేందుకు రోజు వారిగా లక్ష్యాలను సాధించాలి. పని గంటలు పూర్తిగా సద్వినియోగ పర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగా వినియోగించు కుంటూ బొగ్గు ఉత్పత్తి మరియు ఓబిర వెలికితీత మరియు బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలి. తద్వారా ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతో పాటు కంపెనీ వార్షిక లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి తోడ్పడేలా మణుగూరు ఏరియా ఉద్యోగులు, సుపర్వైజర్లు, అధికారులు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి. వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీటిని డిపార్ట్మెంటల్ మరియు ఔట్ సొర్సింగ్ ద్వారా బయటకు పంపే విధంగా ముందస్తు చర్యలు చేబట్టి సరిపడా మోటార్లు కండిషన్లో ఉండేలా సంబంధిత బాధ్యులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని డైరెక్టర్ ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్ జి వేంకటేశ్వర రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి పికేఓసి డి. శ్యామ్ సుందర్ , ఏరియా ఇంజినీర్ ఎం నర్సీ రెడ్డి , ప్రాజెక్ట్ అధికారి కేపియూజి టి వీరభద్ర రావు , ప్రాజెక్ట్ మేనేజర్ పికేఓసిశ రాంబాబు , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓస్ని వీరభద్రుడు , మేనేజర్ పికేఓసి సురేశ్ , మేనేజర్ ఎంఎన్జిఓసిన రాజేశ్వర రావు , ఏరియా సెక్యూరిటి అధికారి షబ్బీరుద్దీన్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),జూన్ 24,** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు.

ఈ సందర్భంగా జిఎం మన సంస్థ సి మరియు ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "18" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 565 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, సీనియర్ పిఓ ఎం. మురళి, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.రాములు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, జూనియర్ అసిస్టెంట్ కే.అరవింద్, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి.....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 24,** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు కొంతమందికే ఇచ్చినారు, అక్రీటేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల పంపిణీ ఇవ్వాలని, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణి కి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకింది కృష్ణ, జర్నలిస్టులు జహంగీర్ ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు రోగులకు సేవ కార్యక్రములో ,నిత్యావసర వస్తువులు పంపిణీ.

- న్యూ లైఫ్ సొసైటీ పాల్వంచ చైర్మెన్ :సాలి భాస్కర్.
- సమక్షంలో ముఖ్య అతిథి గా అంతర్జాతీయ సువర్తికులు: వి.సహాదేవ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),జూన్ 24,** కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ నందు క్రీస్తు సంఘం మహాలక్ష్మి తాడేపల్లిగూడెం వారి సహకారంతో న్యూ లైఫ్ సొసైటీ ఛైర్మెన్ సాలి భాస్కర్ అధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ సువర్తికులు వి.సహాదేవ్ సమక్షంలో సుమారు ముప్పై మంది కుష్టు రోగులకు మూడు క్వింటల బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో సహదేవ్ మాట్లాడుతూ సేవే మా మార్గం సేవ చేయడం మా లక్ష్యం పేదలకు, వృదులకు, వితంతువులకు, రోగులకు సేవ చేయడం మాకు చాలా సంతోషం, దేవుడి దయ వల్ల ఇప్పటికీ చాలామందికి సహాయం చేశాం ఇంకా చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమములో: కుమార్ రత్నం,వి. సహనసిల్, వి. పాల్ జోషి, వేణు,విజయ్, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ నీల అర్జున్ మరణం తీరని లోటు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 24,** కామ్రేడ్ నీల అర్జున్ మరణం తీరని లోటు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టు) జిల్లా సహాయ కార్యదర్శిభవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నీల అర్జున్ మరణం తీరని లోటు కామ్రేడ్ నీల అర్జున్ చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలను బలపరుస్తూ వచ్చాడు కార్మిక హక్కుల కోసం కోసం పోరాడాడు, నీల అర్జున్ రాజాపేట మండలం దూదివేంకటాపురం గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించి కటిక దరిద్రం లో అనుభవించిన పాలకవర్గ ఆశలకు గురికాకుండా నిజాయితీగా విప్లవ నాయకుడిగా ఆలేరు రాజపేట మండలాల లో ఏ బహిరంగ సభ జరిగిన ఆ సభ లో ఎత్తు ఎత్తర జెండా పేద ప్రజల కు అండ ప్రజా పంథా జెండా అంటూ తన గళాన్ని, కూలీరేట్ల కోసం కొంగు నడుముచుట్టవే చెల్లమ అంటూ జరిగిన ఉద్యమాల లో గంధమల్ల రిజర్వాయర్ కోసం జరిగిన ఉద్యమాల లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల లో తన పాత్ర ను పోషించాడు కావున కామ్రేడ్ నీల అర్జున్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మామిడాల భిక్ష పతి, ఇక్కిరి, సహదేవ్, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్. యాదాద్రి జిల్లా నాయకులు కళ్లెపు అడివయ్య, మామిడాల సోమయ్య, ఇఫ్టు జిల్లా నాయకులు ఇక్కిరి సిద్ధులు, దార భాస్కర్, ఎలగందుల సిద్ధులు, బూసే శ్రీశైలం తదితరులు విప్లవ జోహార్ అర్పిస్తూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మర్యాదపూర్వకంగా కేంద్రమంత్రిని కలిసిన బిజెపి నాయకులు

గడిగెల కిరణ్ కుమార్ గౌడ్



**సి కే న్యూస్ షాద్ నగర్ జూన్ 24:** మర్యాదపూర్వకంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నీ షాద్ నగర్ నుండి బీజేపీ నాయకులు గడిగేల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

## రెండు కార్లు ఢీ పలువురికి గాయాలు, కొందరి పరిస్థితి సీరియస్......



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 24,** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గల రాయగిరి వద్ద రెండు కార్లు ఢీకొని పలువురికి గాయాలు కాగా కొందరికి సీరియస్ గా ఉన్నది. గాయపడిన వారిలో ఆలేరుకు చెందిన వెంకటేష్, లీలావతి, నాగలక్ష్మి, హన్సిక, ధనుష్, వంశి తేజ్ తీవ్ర గాయాలు కాగా వారిని భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు, అందులో కొందరికి విషమంగా ఉన్నదని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ సంఘటన ఆలేరుకు చెందిన వెంకటేష్ కుటుంబ సభ్యులతో హైదరాబాద్ బయలుదేరగా, కోణం మారుతి తన కారులో వరంగల్ నుండి ఉప్పల్ కు బయలుదేరగా కారుని ఓవర్టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది, అక్కడే ఉన్న ప్రజలు 108కు ఫోన్ చేయగా వారిని అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సి.ఐ దీపిక....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 24,** తెలంగాణ ఎక్సైజ్ డైరెక్టర్, నలగొండ ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్, యాదాద్రి జిల్లా ఎక్సైజ్ అదికారి ఆదేశాల మేరకు ఆలేరు ఎక్సైజ్ అదికారులు నాటుసారా పైన దాడులు ముమరము చేశారు. ఇందులో బాగంగా కంది గడ్డ తండా, శివలాల్ తండా, పుట్టాగూడెం తండా (రాజపెట్), తుర్కపలి లోని శ్రీనివాసపురం లో నాటుసారా పైన దాడులు నిరవహించటం జరిగింది. ఇందులో బాగంగా కంది గడ్డ తండా లోని ఒక వ్యక్తి పైన మొదట కేసు నమోదు అయిన తర్వాత కూడ తిరిగి నాటుసారా కేసు లో పట్టుబడటం తో అతనికి బ్రిచ్ కింద ఒక లక్ష జరిమానా విదించటం జరిగింది ఇకమీదట నాటుసారా అమ్మిన వ్యక్తుల మీద తగిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సి.ఐ దీపిక తెలిపారు. అదేవిదంగా యాదగిరిగుట్ట, ఆలేరు మండలంలలో గంజాయి పైన దాడులు నిర్వహించి గంజాయి తాగే వారి పైన ప్రత్యేక నిఘ ఉంచినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ లు నిరోష, విజయ్ లు, సిబ్బంది సమీ కుమార్, రంగయ్య, ఇమామ్, కిమియ, బాలరాజు, విజయ, మంజుల, అనిత పాల్గొన్నారు.

## కెసిఅర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంఎల్ఏ మెచ్చా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** గెలుపోటములు సహజమని... నిరంతం ప్రజల కోసం పోరాడుదామని..నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చెయ్యాలని మెచ్చాకి సూచించి కెసిఅర్.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఈరోజు ఎర్రవెల్లిలోని వారి ఫార్మ్ హౌస్ లో అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గా కెసిఅర్ ఉన్నపుడు ఎం ఎల్ ఏ గా మెచ్చా నాగేశ్వరరావు ఉన్నపుడు కేవలం (అతి తక్కువ సమయంలో) 2సం వ్యవధిలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేసిన అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి సెంట్రల్ లైటింగ్,డిగ్రీ కళాశాల, ఆర్ టీ ఓ సబ్ యూనిట్ కార్యాలయం, కోర్టు,తారు రోడ్లు,హై లెవల్ బ్రిడ్జీలు,భవనాలు,సబ్ స్టేషన్ లో మరెన్నో పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మొదటి గెలిచే నియోజకవర్గం అశ్వారావుపేట అనుకున్నానని కానీ అమలు కానీ హామీల వల్ల వారి మాయ మాటలు నమ్మి ఇలా జరిగిందని... ఎలాంటి ఇబ్బందీ లేదని రానున్న రోజుల్లో మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందని. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే మనం పని చెయ్యాలని...అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చెయ్యాలని కెసిఅర్ మెచ్చాకి సూచించారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం





- .పల్లగొర్ల మోదీరాందేవ్
- పర్మిషన్ లేని చౌటుప్పల్ శ్రీ చైతన్య స్కూల్ ను సీజ్ చేసిన అధికారులు

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి శ్రీనివాస్ (జూన్) 24:** చౌటుప్పల్ లో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు. చౌటుప్పల్ టౌన్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా బుక్కులు అమ్ముతూ క్లాసులు నిర్వహిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి 10,000 రూపాయలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు. ఈ విషయాన్ని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలుసుకొని పర్మిషన్ లేకుండా బుక్కులు ఎలా అమ్ముతున్నారని అడిగితే శ్రీ చైతన్య విద్యాసంస్థల మనుషులు బిసి సంఘం నాయకులపై విద్యార్థిల తల్లిదండ్రులపై దాడికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకోనడంతో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకుపోయారు. డి. ఈ. ఓ నారాయణరెడ్డికి బీసీ సంఘం నాయకులు విషయం తెలియజేస్తే ఏం. ఈ. ఓ నాగేశ్వర్ రెడ్డి ని పంపి శ్రీ చైతన్య స్కూల్ కు సీల్ విధించడం జరిగింది. బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. స్కూల్లో ఎలాంటివి అమ్మోద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్ర చట్టం అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు. అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మహిళా స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నాగరాజు ముదిరాజ్, సురేందర్, విష్ణుమూర్తి, మల్లేశ్వరి, మానస, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ సొల్యూషన్స్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్ 24:** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ సొల్యూషన్స్ సీసీ కెమర్స్ అవేలెబుల్ షాప్ ని ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని

వారి చేతుల మీదుగా షాపుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ ఏం. డి బాబా షరీఫ్, గోపగోని లక్ష్మణ్, చింతల మహిపాల్ రెడ్డి, ఎండి జాఫర్, ఇబ్రహీం, జావిద్, మసూద్, రహీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోజి గూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నూతన అధ్యక్షునిగా సామిడి అంజిరెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 24** చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో సోమవారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సామిడి అంజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా యముడాల రాములమ్మ, జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, డైరెక్టర్ల కు పాడి రైతులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామిడి అంజిరెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. తన తనకు అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకానికి చెరుకు మహేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సామిడి లింగారెడ్డి, రాచకొండ కృష్ణయ్య, జక్కలి యాదయ్య, జంగం రమేష్, ఊదరి ఎల్లయ్య, బద్రి బుచ్చయ్య, కంకల నరసింహ, రాచకొండ భార్గవ్ తది తరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాల ఫీజులుం

- కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఇష్ట రాజ్యం
- పాఠశాల యాజాన్యం పై చర్యలు తీసుకోవాలి
- ఎం ఈ ఓ వినతిపత్రాన్ని అందజేసిన
- బిఎస్ఎఫ్ఐ నియోజకవర్గా అధ్యక్షులు కత్తి నాగబాబు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 24:** ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న ఖచ్చితమైన నిబంధనలేమి పెట్టరాదాని, వాటి అమ్మకాలకు పాఠశాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం మే బాధ్యత తీసుకోవాలని, పాఠశాల యజమాన్యాలు సూచించిన చోట కొనకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజక వర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు అన్నారు. సోమవారం ఎం ఈ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్ ఐఐటి ఒలంపియాడ్ కాన్సెప్ట్ ఈ టెక్నో అంటూ బోర్డ్పై రాసుకొనే రాతలు వెంటనే తొలగించాలని ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆకించాలి అనే అంశం వసూలు చేసిన ఫీజుల నుంచి 50 శాతం ఉపా ధ్యాయులకు వేతనాలకు చెల్లించాలని ప్రభుత్వం వెంటనే అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్టను ప్రభుత్వానికి సమర్పించకపోతే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజుల నియంత్రణ చేపట్టి అన్ని ప్రభు త్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో బోధన జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎం ఈ ఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమ్ ఆనంద్ విజయ్ రమేష్ లు పాల్గొన్నారు.

# మాదిగ దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలి

- కరపత్రాలను ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 24:** రవీంద్రభారతిలో జూలై 07 న నిర్వహించే మాదిగ మాదిగ ఉపకులాల రజితోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు జులై 7న రవీంద్ర భారతిలో నిర్వహించే మాదిగ కులాల రజితోత్సవాలను చేయడానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పల్లెటి లక్ష్మణ్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ పాల్గొని కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించబోయే మాదిగ మాదిగ ఉపకులాల రజితోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణలో ప్రతి జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొని మాదిగ మాదిగ ఉప కులాల మాదిగ దండోరా రజితోత్సవాలను కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కుల సంఘ నాయకులు ఏకతాటిగా పనిచేసే రజితో త్సవాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు నన్నె పొంగు సైదులు మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శిలు పడిదల రవికుమార్ బాణాలు అబ్రహం మాదిగ రావూరి విజయభాస్కర్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపూర్ ఉపేందర్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులురెడపంగు కాశయ్య మాదిగ సూర్యాపేట యువసేన అధ్యక్షులు చిన్నపంగు నాగరాజు మఠంపల్లి మండల అధ్యక్షులు రెడపంగు నాగరాజు మాదిగ చివ్వేంల మండల ఉపాధ్యక్షులు చెరుకుపల్లి సుధాకర్ చిలుకూరు మండల అధ్యక్షులు కందుకూరు నాగేశ్వరావు పడిదల వెంకన్న చించు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ.

- ఉమ్మడి చాతకొండ, సీతారాంపురం జీపీలో సిపిఐకి తిరుగులేదు.
- ప్రతి సమస్యకు పరిస్కారం చూపేవరకు విశ్రమించను.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- కూనంనేని సమక్షంలో 150 కుటుంబాలు సిపిఐలో చేరిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** ప్రజా క్షేతరంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామ పంచాయతి చాటివారి గూడెం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్భంగా వుమ్మడి చాతకొండ గ్రామ పంచాయతీకి చెందిన వంద కుటుంబాలు వర్స లక్ష్మయ్య, వర్స రమణ, వేర్పుల సరితా, కాల్వ క్రాంతి, జ్ఞానముత్యం నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కందివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన ఆరునెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నానన్నారు.

**ఉమ్మడి సీతారాంపురం జిపి నించి 50 కుటుంబాలు చేరిక :**

లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామ పంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేష గిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కందివాకప్పి పార్టీ ప్రాధమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బోడా రాములు, బానోత్ మోహన్, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్యంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు లగడపాటి రమేష్, నిమ్మగడ్డ వేంకటేశ్వర్లు, ఈ రామారావు, గోపాల్ రావు, గాబ్రియేలు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, సపావట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బానోత్ విజయలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ బానోతు విజయలక్ష్మి. హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.

## షాద్ నగర్ బైపాస్ లో ప్రమాదాల సమస్యను పరిష్కరించండి

- నేషనల్ హైవే అథారిటీ జనరల్ మేనేజర్ పిడి నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పణ
- స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వెంటనే స్పందించిన ఎండి పిడి నాగేశ్వరరావు




**సి.కె న్యూస్ షాద్ నగర్: జూన్ 24:** షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే అథారిటీ జనరల్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ అయిన పిడి నాగేశ్వరరావుని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలుసుకుని షాద్ నగర్ బైపాస్ కొత్తూరు, నందిగామ, షాద్ నగర్, కూడలిలో అనేక ప్రమాదాలు జరుగుచున్నవి. అలాంటి ప్రమాదాలు నివారించడానికి హైవేల పై నిర్మించవలసిన ప్రదేశాలను గుర్తించి మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. దాని కథను సానుకూలంగా స్పందించి త్వరలో సందర్శించి ఫ్లైఓవర్ పూర్తి చేసి ప్రమాదాలు భారీ నుండి రక్షించేందుకు తమ శాఖ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో సత్తచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాధికారి జె కృష్ణయ్య

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 24**
మే 2024 లో జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలలో హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యార్థులు సత్తా చాటారు వారిలో విద్యార్థిని రేఖా ఇందు ఎం.పి.సి. విభాగంలో 470 మార్కులకు 466 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా తోటా సంజన (ఎంపీసీ) 446/470, పిల్లుట్ల వెంకటేష్ (ఓ.ఏ. ఒకేషనల్ కోర్సు) 458/500, జి. సృజన (హెచ్.ఈ.సి) 439/500 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన ఇందు మరియు ఇతర విద్యార్థులను సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జె. కృష్ణయ్య, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ వి.డి.యస్. ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.




## శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా పంచమ వార్షికోత్సవం



**సికె న్యూస్ ప్రతినిధి:**చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్డు లో ఉన్న శ్రీ పాటి మీద భక్తాంజనేయ స్వామి దేవాలయం శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పంచమ వార్షికోత్సవములను సోమవరపు సత్తయ్య వెంకటమ్మ దంపతులు ఘనంగా వార్షికోత్సవములు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, రుద్రవోభవములను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు కుంకుమార్చన ఘనంగా చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆంజనేయస్వామి దేవాలయం అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్, కౌన్సిలర్లు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ,ఎండి బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి పరమేశ్, బొడిగె బాలక్రిష్ణ,నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్,ఉడుగు మల్లేష్ గౌడ్ లు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమమును నిర్వహించారు.

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రాజును పరామర్శించిన మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ చేర్మెన్..



**సికె న్యూస్ ప్రతినిధి:**భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు తండ్రి గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. సోమవారం
మాజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ డా.మధు శేఖర్ ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లోని భాజపా అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు ఇంటికి వెళ్లి ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు తండ్రి చిన్నారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మాజీ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ డా.మధు శేఖర్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. డా. మధు శేఖర్ వెంట కలిగోట గంగాధర్, బెన్కి నారాయణ, హెచ్ పి గ్యాస్ నరేందర్, జనగామ బాలు, రమేష్ తదితరులు పరామర్శించారు.

## మోన్టీ ప్రొడక్షన్స్ వారు 2024 సీజన్ 4 అనే అందాల పోటీలు..



**సికె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా మోన్టీ ప్రొడక్షన్స్ వారు 2024 సీజన్ 4 అనే అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. స్కూప్స్ ఇండియా, క్రీమ్ స్టోన్ వారు దీనికి స్పాన్సర్లు గా వ్యవహరిస్తున్నారు. మిస్టర్ అండ్ మిస్ గాడ్జియస్ ఆఫ్ 2024 సీజన్ 4 యొక్క ఆడిషన్స్ ఈ రోజు గచ్చిబౌలి క్రీమ్ స్టోన్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఆడిషన్స్ కి తెలుగు స్టేట్స్ నుంచి మోడలింగ్ అండ్ ఫిల్మ్ ఇండస్ట్రీ పై ఆసక్తి కలిగిన యువత హాజరయ్యారు. మోడలింగ్ సినీ రంగంలో ఎదగలనుకున్న వారికి మొంటీ ప్రొడక్షన్స్ ద్వారా అవకాశాలు కల్పిస్తూ వారు కెరీర్లో ముందుకు వెళ్లడానికి ఈ సంస్థ ఎంత గానో సహకారం అందిస్తుంది. ఈ ఆడిషన్స్ కి గెస్ట్ గా విచ్చేసిన ఆర్టిస్ట్ రాజేష్ దత్త, అన్వితా బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత అయిన వీరేంద్ర యాదవ్, క్రీం స్టోన్స్ ఇండియా ఇన్చార్జ్ అయిన మిస్టర్ ఫ్రాంక్లిన్ న్యాయ నిర్నియతలు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఈ ఆడిషన్స్ లో జడ్జస్ గా వ్యవహరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని. ఫిల్మ్ అండ్ మోడలింగ్ ఇండస్ట్రీ లో ఎదగాలి అనుకునే వాళ్ళకి ఇది ఒక మంచి వేదిక అని అలాగే ఇప్పుడు ఈ ఆడిషన్స్ మన హైదరాబాద్ లో జరగడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## సమగ్ర విచారణ జరిపించాలని మంత్రికి వినతి..

### వినతిపత్రం అందించిన సేవ్ రంగారెడ్డి జిల్లా కోర్ కమిటీ సభ్యులు..



**ఇబ్రహీంపట్నం, సికె న్యూస్ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లాలో 317 జీవో అమలు ప్రక్రియ ద్వారా ఉపాధ్యాయుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి సేవ్ జిల్లా ఉద్యమ సంస్థ కోర్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందించడం జరిగింది. జిల్లాకు అక్రమంగా వచ్చిన వారిని ఆయా జిల్లాలకు తిరిగి పంపాలని మంత్రి ని కోరిన సేవ్ రంగారెడ్డి జిల్లాఉద్యమ సంస్థ కోర్ కమిటీ సభ్యులు. ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి జిల్లాలోని నిరుద్యోగ, ఉపాధ్యాయులకు మన ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమ సంస్థ కోర్ కమిటీ సభ్యులు పొనగంటి మహిపాల్ రెడ్డి ,బి. మధుకర్ రెడ్డి, తలారీ సురేష్, జయశీల, జగదీశ్వర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సునీత, మాధురి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోలిగూడెంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**వలిగొండ సికె న్యూస్ ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎంతో లబ్ధి చేరుతుందని రేవంత్ రెడ్డికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కాసర్ల నరసింహారెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, పడమటి బుచ్చిరెడ్డి, మన్నెం రామ్ రెడ్డి, మన్నెం యాదిరెడ్డి కాసర్ల లక్ష్మారెడ్డి, కంచి సత్తయ్య, రామిడి రామచంద్రారెడ్డి, కొమురెల్లి జ్యోతి, మన్నెం పుష్పమ్మ, కంచి పెంటమ్మ, కాసర్ల రాములమ్మ, కాసర్ల కలమ్మ, కంచి అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లలో సీట్లు పెంచి బాలికల విద్యను ప్రోత్సహించాలి... ఏఐఎస్ఎఫ్

**ఎమ్మిగనూరు టౌన్, సికె న్యూస్ ప్రతినిధి** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లలో హాస్టల్ సీట్లు పెంచి బాలికల విద్యను ప్రోత్సహించాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి సమీర్, అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మిగనూరు స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి సమీర్, అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా కరువు జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ఇక్కడి ప్రాంత ప్రజలు నిత్యం బాలికలను హాస్టళ్ళలో వదిలి వలసలకు పోతున్నారన్నారు. అయితే హాస్టళ్లలో అమ్మాయిలకు సీట్లు లేకపోవడంతో వారిని వలసలకు తీసుకెళ్లిపోతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి సీట్లు పెంచాలని కోరుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని అవేదన వ్యక్తం చేశారు.అమ్మాయిల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి కేజీబీవీ లలో ప్రవేశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే సీట్లు పెంచకపోతే అమ్మాయిల తల్లితండ్రులను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, సురేష్, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరంలో జిల్లా టాపర్ నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని




**చౌటుప్పల్. సికె న్యూస్ ప్రతినిధి**చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని లక్కారం ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న నందగిరి సాత్విక కు ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దీపాజోషి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థిని నందగిరి సాత్వికను అభినందించారు.

## సిసి రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన..

### ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి..



**ఇబ్రహీంపట్నం, సికె న్యూస్ ప్రతినిధి** ఆదిభట్ల మున్సిపాలిటీలోని ఎంపీ పటేల్ గూడా 12 వార్డ్ లో 15 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులను సోమవారం ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆదిభట్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీని సమస్యలను దశలవారీగా పరిష్కరించి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మౌనిక సుధాకర్, కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఐలయ్య, కాలనీ పెద్దలు దేవదాస్, మున్సిపాలిటీ డి ఈ వెంకన్న, ఏఈ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సిన్.. ఈ బ్యూటీని చూస్తే పాపం తగులును!



అక్షయ్ కుమార్ - రామ్ సేతు - చిత్రంలో నటించింది బ్రెజిలియన్ మోడల్ జెన్నిఫర్ పిసినాటో. - ఆహా - తెలుగు వెబ్ సిరీస్ - సిన్ - లోను వేడెక్కించే పాత్రతో తెలుగు యువతకు చేరువైంది. జెన్నిఫర్ వేడెక్కించే అందాలు ఇన్ స్టా మాధ్యమంలోను స్పెషల్ ట్రీట్ గా మారుతున్నాయి. ఈ భామ తాజా ఫోటోషూట్ ఇప్పుడు వెబ్ లో వైరల్ గా మారుతోంది.

జెన్నిఫర్ వైట్ అండ్ వైట్ లుక్ లో కనిపిస్తోంది. తెల్ల చీరలో దేవతా సుందరిని తలపించే అందంతో కవ్విస్తోంది. ఒక అందమైన జలపాతం ముందు జెన్నిఫర్ ఫోటోషూట్ సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తోంది. బాల్యం నుంచి మోడల్ గా రాణించిన ఈ బ్యూటీ ప్రస్తుతం సినీరంగంలో పెద్ద కెరీర్ ని ఆశిస్తోంది. తెలుగు-హిందీ పరిశ్రమల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న ఈ బ్యూటీ వెబ్ సిరీస్ లలో రాణిస్తోంది. జెనిఫర్ పిసినాటో అక్షయ్ కుమార్ నటించిన %--%రామ్ సేతు%--%లో జియాలజిస్ట్ - డాక్టర్ గాబ్రియెల్ పాత్రలో నటించింది. దీనికి చాలా సానుకూల స్పందనను పొందింది. మోడల్ గా నటిగా అంచెలంచెలుగా ఎదుగుతున్న ఈ బ్యూటీ గజరాజ్ రావు -మిర్జాపూర్ ఫేమ్ దివ్యేందు నటించిన %--%థాయ్ మసాజ్%--%లోను నటించింది. ఈ వెబ్ సిరీస్ కి 6.2/10 రేటింగ్ ఐఎండిబిలో ఉంది.



నికితా శర్మ: అత్యంత సెక్సీ ఇన్‌స్టాగ్రామ్ ఫ్యాషన్‌స్టా



నలుపు మరియు తెలుపు పూల వస్త్రధారణలో రష్మీ గౌతమ్ స్టైలిష్ స్టేట్‌మెంట్

# వ్వావ్! లైగర్ బ్యూటీ కొత్త ఇంటి డిజైనర్ ఎవరో తెలుసా?



లైగర్ చిత్రంతో సౌత్ కి పరిచయమైంది అనన్య పాండే. బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఈ బ్యూటీని పూరి అండ్ టీమ్ టాలీవుడ్ కి రప్పించారు. కానీ దురదృష్టవశాత్తూ తొలి సినిమా తీవ్రంగా నిరాశపరిచింది. అయినా అనన్య కెరీర్‌కు వచ్చిన డోఖా ఏం లేదు. ఇప్పట్లో సౌత్ జోలికి రాకుండా ప్రస్తుతానికి హిందీ సినిమాలతో ముందుకు సాగుతోంది. ఒక్కో సినిమాకి సుమారు 3-4 కోట్ల మేర పారితోషికం అందుకుంటున్న ఈ బ్యూటీ తన ఆర్జన నుంచి కోట్లాది రూపాయల మొత్తాన్ని రియల్ వెంచర్లలో పెట్టుబడిగా పెడుతోంది. ఇప్పుడు అనన్య పాండే తన డ్రీమ్ ముంబై అపార్ట్‌మెంట్‌ను ప్రారంభించింది. అనన్య పాండే ఇటీవలే ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా సహకారంతో తన అద్భుతమైన ముంబై అపార్ట్‌మెంట్ కి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. తన ప్రాజెక్ట్‌ల విజయాన్ని పురస్కరించుకుని అనన్య పాండే ఇటీవలే ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా సహకారంతో తన అద్భుతమైన ముంబై అపార్ట్‌మెంట్ కి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. "ఇల్లు సరిగ్గా అలా ఉండాలని మేం ఊహించుకున్నాం. ఇది నా వ్యక్తిత్వానికి పొడిగింపు" అని అనన్య పేర్కొంది. అపార్ట్‌మెంట్ లుక్, ఇంటీరియర్ ఎంపిక ఎంతో డీసెంట్ గా ఆకట్టుకుంటోంది. ప్రధాన కారిడార్ పింక్ రంగుతో డిజైన్ చేసినది. పడకగదిలో గోడలు ప్రత్యేకంగా డిజైన్ అయ్యాయి. బేబీ బ్లూ షెల్ఫ్‌లు తెలుపు కౌంటర్‌టాప్‌లతో కూడిన చిన్న కానీ బాగా అమర్చిన వంటగది కారిడార్ తో ఆకట్టుకుంటుంది.

ఈ ఇంటికి డిజైనర్ ది గ్రేట్ గౌరీఖాన్. అనన్య పాండే, గౌరీ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ మధ్య ఉన్న స్నేహం ప్రాజెక్ట్‌కు వ్యక్తిగత టచ్ ని జోడించింది. అనన్య తదుపరి ప్రాజెక్ట్‌ల వివరాల్లోకి వెళితే.. కంట్రోల్, ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ సి శంకరన్ నాయర్ చిత్రీకరణలతో అనన్య బిజీగా ఉంది.